

# మనం
## నల్లగొండ
సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

గురువారం | 28 | సెప్టెంబర్ | 2023 | పేజీలు : 5


## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన దంపతుల కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీ కోమటిరెడ్డి



**నల్గొండ, సెప్టెంబర్ 27 (మనం ప్రతి నిధి ):** నల్లగొండ పట్టణ పరిధిలోని పానగల్ ఉదయ సముద్రం వద్ద వాకింగ్ చేస్తుండగా ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన దంపతులు ఓర్సు విష్ణు మూర్తి- స్వప్న కుటుంబాన్ని భువనగిరి పార్లమెంట్ సభ్యుడు కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారు పరామర్శించారు. బుధవారం పానగల్ లోని వారి నివాసానికి వెళ్లి ప్రమాద సంఘటనను అడిగి తెలుసుకున్నారు. కుటుంబాన్ని పరామర్శించి దంపతుల మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వారి కుటుంబానికి, చిన్నారుల చదువుకు అండగా ఉంటానని ఈ సందర్భంగా ఎంపీ కోమటిరెడ్డి హామీ ఇచ్చారు. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన దంపతుల కుటుంబానికి పార్టీ శ్రేణుల ద్వారా ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి రూ.2 లక్షల సహాయం అందించిన విషయం విధితమే కుటుంబాన్ని పరామర్శించిన వారిలో నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, ఆలకుంట్ల నాగరాజు, పలువురు పార్టీ శ్రేణులు ఉన్నారు.

# తుది ఓటరు జాబితా పకడ్బందీగా రూపొందించాలి



**భువనగిరి, సెప్టెంబర్ 27 (మనం న్యూస్):** తుది ఓటరు జాబితా పకడ్బందీగా రూపొందించాలని ఎలక్టోరల్ అబ్జర్వర్ కె. నిర్మల సూచించారు. బుధవారం నాడు జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఏ.ఆర్.ఓ., ఏ.ఇ.ఆర్.ఓ.లతో ఆమె సమావేశమై ఓటర్ నమోదు, తొలగింపులు, మార్పులు చేర్పుల దరఖాస్తులను మండలాల వారిగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణకు ఓటరు జాబితా కీలకమని, అలాంటి ఓటర్ జాబితా రూపకల్పనలో ఎలాంటి పొరపాట్లు లేకుండా పకడ్బందీగా రూపొందించాలని సూచించారు. అక్టోబర్ 1, 2023 నాటికి 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న వారందరికీ ఓటు హక్కు కల్పించాలన్నారు. ఓటరు జాబితాకు సంబంధించిన అన్ని రిజిస్టర్లను పకడ్బందీగా నిర్వహించాలని, చనిపోయిన వారి దరఖాస్తులకు సంబంధించి ఫిర్యాదులకు ఆస్కారం లేకుండా జాగ్రత్తగా పరిశీలించుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టరు టి.వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఫామ్ 6,7,8 దరఖాస్తులకు సంబంధించి మిగిలిన దరఖాస్తులను వంద శాతం ఈరోజు పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. దరఖాస్తులకు సంబంధించి ప్రతి దరఖాస్తుకు ఒక ఫోల్డర్ ఫైల్ ఏర్పాటు చేశామని, దరఖాస్తుల విచారణ కూడా డిటైల్డ్ గా చేయడం జరుగుతున్నదని, ఓటు నమోదు, మార్పులు, చేర్పులపై బూత్ లెవల్ అధికారులు ఏ రోజు ఏ ఇంటికి వెళ్లారు అనేది కూడా పరిశీలించుకుంటున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో దరఖాస్తులపై ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా సులభంగా పరిష్కరించేలా ఏర్పాట్లు చేశామని తెలిపారు. తుది ఓటరు జాబితాకు ఎలాంటి పొరపాట్లు లేకుండా తిరిగి పరిశీలించుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు జి.వీరారెడ్డి, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టరు ఏ.భాస్కరరావు, భువనగిరి ఆర్.డి.ఓ. అమరేందర్, కలెక్టరేటు ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నాగేశ్వరాచారి, తహశీలుదార్లు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

## సమస్యల వలయంలో ఉత్తమ గ్రామపంచాయతీ
### -ఎంపీడీఓ కార్యాలయం లో గ్రామ సమస్య ల పై వినతి పత్రం అందజేత



**అడవిదేవులపల్లి, సెప్టెంబర్ 27, (మనం న్యూస్ ) :** నల్గొండ జిల్లా అడవిదేవులపల్లి మండల కేంద్రంలోని రెండవ వార్డులో సీసీ రోడ్లు మురికి కాలువలు లేక గ్రామంలో మరికొన్నిచోట్ల సీసీ కాలువలు మురుగు కాలువ లేక ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని రెండవ వార్డు సభ్యులు దేవతల సైదయ్య బుధవారం మండల కేంద్రం లోని స్థానిక ఎంపీడీఓ కార్యలయం లో పలు సమస్య ల పై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ మాల దళిత కాలనీలో సిసి రోడ్లు మురుగు కాలువలు లేవని దేవతల కొండలు ఇంటి వద్ద నుండి ఎర్రమళ్ళ పెద్దమంగ ఇంటి వరకు రేగులగడ్డ ఆంజనేయులు, ఇంటి వద్ద నుండి రాములమ్మ ఇంటి వరకు,మండల ప్రజా పరిషత్ బజారులో సిసి రోడ్లు మురుగు కాలువలు లేవని వాపోయారు...

..5లో...

## ఘనంగా ఆచార్యకొండ లక్ష్మణ్ బాపూజీ 108వ జయంతి




**భువనగిరి, సెప్టెంబర్ 27 (మనం న్యూస్):** ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ రాజనీతిజ్ఞుడుగా విశేష కీర్తి సాధించారని జిల్లా కలెక్టరు టి.వినయ్ కృష్ణారెడ్డి అన్నారు. బుధవారం నాడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 108 జయంతి సందర్భంగా జిల్లా కలెక్టరు కార్యాలయంలో జరిగిన జయంతి వేడుకలో జిల్లా కలెక్టరు పాల్గొని బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు బాపూజీని కొనియాడుతూ, ప్రజా ఉద్యమాలతో ఆయన జీవితం ముడిపడి వుందని, తెలంగాణ రైతాంగ పోరాటం, స్వాతంత్ర్యోద్యమం, చేనేత సహకారోద్యమాలలో పాల్గొన్నారని, గొప్ప రాజనీతిజ్ఞుడుగా విశేష కీర్తి సాధించారని అన్నారు. జయంతి కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు ఎ.భాస్కరరావు, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి యాదయ్య, జిల్లా ఎక్సైజ్ అధికారి నవీన్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి అనూరాధ, బిసి జిల్లా అధ్యక్షులు కొత్త నరసింహ్మా, సామాజిక కార్యకర్త కడారి వెంకటేశ్, పద్మశాలి పట్టణ అధ్యక్షులు బింగి భిక్షపతి, పట్టణ అధ్యక్షులు ఎర్రగుంట వెంకటేశం, పద్మశాలి యువజన సంఘం ప్రతినిధి మిర్యాల శ్రీనివాస్, మహిళా అధ్యక్షురాలు సిద్దుల పద్మ, కార్యదర్శి కొంగరి రవీందర్, కోశాధికారి బింగి రాములు, ఉపాధ్యక్షులు అల్లి బాలలింగం, చిట్టివోలు శ్రీధర్, జిల్లా గౌరవ అధ్యక్షులు చుంచు నాగభూషణం, దుబ్బ రామకృష్ణ మాదిగ, అధికారులు పాల్గొన్నారు.

# అక్రమ కట్టడం కూల్చివేత..!

– లక్షల విలువైన ప్రభుత్వం భూమిలో నిర్మాణం చేపట్టిన వైనం..! – రెవెన్యూ అధికారులకు అందిన ఫిర్యాదుతో చర్యలు..!

**మిర్యాలగూడ సెప్టెంబర్ 27 (మనం న్యూస్) :** మిర్యాలగూడ పట్టణంలో రెవెన్యూ శాఖల పరిధిలో ఉన్న ప్రభుత్వ భూములను రక్షించడంలో రెవెన్యూ అధికారులు పూర్తిగా విఫలమవుతున్నారు. ప్రభుత్వ భూమిలో ఏకంగా ఇళ్ల నిర్మాణం చేపడుతున్న పరిస్థితి నెలకొంది. ఓవైపు ప్రజా ప్రతినిధులు మరోవైపు సమాజంలో బలవంతులు ప్రభుత్వ భూములపై కన్నేసి ఇళ్ల, ఇతర నిర్మాణాలు చేపడుతున్నారు. ప్రభుత్వ భూముల రిజిస్టర్లలో సర్కార్ భూముల వివరాలు అప్డేట్ అవుతున్న క్షేత్ర స్థాయిలో సర్కారు భూములన్ని మాయమవుతున్నాయి. కబ్జా చేసే వారిదే భూమి అన్నట్లుగా వ్యవహారం మారిపోయింది. ప్రభుత్వం భూముల హక్కులపై విడుదల చేసే జీవోలు సైతం భూ కబ్జా దారులకు వరంగా మారాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇదంతా ఓ ఎత్తయితే తాజాగా





స్థానిక చింతపల్లి క్రాస్ రోడ్డు వద్ద అద్దంకిబి నార్కెట్ ప్రధాన రహదారి పక్కన ఉన్న విలువైన ప్రభుత్వ భూమిలో హుటాహుటిన అక్రమ ఇంటి కట్టడం నిర్మాణం చేపట్టగా రెవెన్యూ అధికారులకు ఈ నెల 26వ తేదీన ఫిర్యాదు వెళ్లడంతో వెంటనే కూల్చేశారు. విలువైన ప్రభుత్వ భూమిలో కట్టడం నిర్మించింది ఎవరు అనంతరం కూల్చేసిన విషయమై చర్చ నీయాంశమైంది. అయితే ఇదే ప్రభుత్వ భూమిలో కొన్నాళ్ల క్రితం ఓ ఇద్దరు అక్రమ నిర్మాణం చేపట్టారని ఆ నిర్మాణాలను కూలగొట్టాలని పలువురు కోరుతున్నారు. ఇదే ప్రాంతంలోని కొంత ప్రభుత్వ భూమిని కొన్నమని చెబుతున్న ఓ వ్యక్తి దానిని రెగ్యులర్ చేయించుకునే ప్రయత్నాలు చేసిన విషయం చర్చకు దారి తీసింది.

# ఘనంగా ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

**వలిగొండ, సెప్టెంబర్ 27(మనం న్యూస్):** తెలంగాణ సాయుధ పోరాటంలో తొలి, మలి దశ పోరాటయోధుడు, గొప్ప రాజనీతిజ్ఞుడు, ధైర్యశాలి, బహుజనుల అభ్యున్నతి కోసం కృషి చేసినటువంటి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 108వ జయంతి వేడుకలు వలిగొండ మండల కేంద్రంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం అధ్యక్షుడు ఐటిపాముల రవీంద్ర మాట్లాడుతూ ఈ సమాజానికి కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన సేవలు, తెలంగాణ ఉద్యమం సమయంలో తన ఇంటిని సైతం దానం ఇచ్చిన గొప్ప దాన కర్ణుడు అని, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన గొప్ప వ్యక్తి అని అన్నారు. ఆయన ఆశయాలు సాధించడానికి ఎల్లవేళల కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తవుటం నరహరి, ఐటి పాముల



సత్యనారాయణ, సాయిని యాదగిరి, ఐటిపాముల కుమారు, గంజి బాల నరసింహ, మిరియాల శ్రీనివాసు, రాపోలు శ్రీనివాసు, ఎక్కల దేవి శ్రీనివాస్, వంగరి రమేష్, ఎలగందుల లేనిన్, గంజి వెంకటేశం, మిరియాల వెంకటేశం, దొంత శ్యామ్ సుందర్, స్వామి, మచ్చ లక్ష్మీనారాయణ, గంజి ఉపేందర్, బొడ కుమార్, బోగ రవి, రచ్చ మధు, నామాల జగన్, గంజి సత్యనారాయణ, రచ్చ దశరథ, గంజి నరేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ బంద్ సక్సెస్..!

– జిల్లా ఏర్పాటు పై బందుకు పలు సంఘాల మద్దతు..!

**మిర్యాలగూడ సెప్టెంబర్ 27 (మనం న్యూస్) :** అన్ని వనరులు కలిగిన వాణిజ్య, వ్యాపార కేంద్రమైన మిర్యాలగూడను ఇక్కడి ప్రజల ఆకాంక్షల మేరకు జిల్లాగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం మున్సిపల్ చైర్మన్ తిరునగర్ భార్గవ్ టీ ఎన్ బీ ఫాండర్, జిల్లా సాధన సమితి, మాల మహానాడు, కుల సంఘాలు, అడ్వకేట్ జేఏసీ, ఆటో యూనియన్ ఆధ్వర్యంలో పట్టణంలో చేపట్టిన బంద్ సక్సెస్ అయింది. హనుమాన్ పేట చౌరస్తా నుంచి బస్టాండ్ మీదుగా కూడా వరకు బైక్, ఆటో ర్యాలీ లు చేసింద్రు. వ్యాపార సముదాయాలు మూసివేసి బంద్ కు మద్దతు ఇచ్చారు. ఎమ్మెల్సీ కోటి రెడ్డికి, ఆర్డీవో చెన్నయ్య కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ తిరునగర్ భార్గవ్ మాట్లాడారు. మిర్యాలగూడ ప్రాంత ప్రజల జిల్లా ఏర్పాటు ఆకాంక్షను ఇక్కడ ఉన్న వసతులపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. అనంతరం పలు సంఘాల నాయకులు మాట్లాడారు. మిర్యాలగూడ జిల్లాగా ఏర్పాటు చేస్తే ఈ ప్రాంత అభివృద్ధిలో వేగం పెరుగుతుందన్నారు. ఇతర జిల్లా కేంద్రాలలో కల్పించే వసతులు మిర్యాలగూడలో అందుబాటులోకి వస్తాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లా ఏర్పాటుపై సానుకూలంగా స్పందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల, ఆయా పార్టీల నేతలు పత్తిపాటి నవాబ్, ఉదయ్ భాస్కర్ గౌడ్, మల్లం రమేష్, సైదిరెడ్డి, ఉబ్బపల్లి మధు, ఖాదర్, అశోక్, వినయ్, నాగార్జునచారి, దశరథ నాయక్, తాళ్లపల్లి రవి, కేతావత్ శంకర్ నాయక్, బంటు వెంకటేశ్వర్లు, బెజ్జం సాయి, సిద్ధూ నాయక్ తదితరులు పాల్గొన్నారు.







# సీఎం సహాయనిధి చెక్కు అందజేత



**ఆత్మకూర్(ఎం), సెప్టెంబర్ 27 (మనం న్యూస్):** ఆత్మకూరు(ఎం) మండలంలోని కూరెళ్ల గ్రామంలో ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి సహకారంతో మంజూరు అయిన సీఎం సహాయనిది 60వేల రూపాయల చెక్కును లబ్ధిదారురాలు హనుమంతుల విజయలక్ష్మికి మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ అందించటం జరిగింది, ఈ కార్యక్రమంలో కూరెళ్ల గ్రామ సర్పంచ్ మాజి మండల పార్టీ అధ్యక్షులు భాషబోయిన ఉప్పలయ్య యాదవ్, బి ఆర్ స్ మండల జనరల్ సెక్రటరీ పంజాల వెంకటేష్, బి ఆర్ స్ యూత్ సెక్రటరీ జనరల్ నిమ్మనగోటి గణేష్, బి ఆర్ స్ వి ప్రధాన కార్యదర్శి కూరెళ్ళ మాణికుమార్, మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండీ ఆగిమోద్దీన్ బి ఆర్ స్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కోలాట మహిళలకు చీరలు పంపిణీ చేసిన కోక బిక్షం



**మోత్కూర్ :** మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని బుజిలాపురంలో కోలాట మహిళలకు బుధవారం సుశ్రిత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా ఈ సి మెంబర్, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు కోక బిక్షం–రేణుక ఆధ్వర్యంలో 40 చీరలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమం లో కౌన్సిలర్ మలిపెది రజిత రామ్ రెడ్డి, మరియు మొగుల్లో అనురాధ, స్నేహ యూత్ సభ్యులు పాల్గొన్నారు

# బీరమ్మకు నివాళులర్పించిన ఎమ్మెల్యే పైళ్ల



**వలిగొండ, సెప్టెంబర్ 27 (మనం న్యూస్):** మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎమ్మె లింగస్వామి నాయనమ్మ ఎమ్మె బీరమ్మ బుధవారం మృతి చెందారు. ఆమె అంత్యక్రియలకు భువనగిరి శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి హాజరై బీరమ్మ పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి కాంగ్రెస్ పార్టీ టికెట్ బీసీలకు ఇవ్వాలి

## అభ్యర్థి ఎవరైనా కాంగ్రెస్ గెలుపు ముఖ్యం: శివరాజ్ గౌడ్

**వలిగొండ, సెప్టెంబర్ 27 (మనం న్యూస్):** భువనగిరిలో కాంగ్రెస్ అభ్యర్థి ఎవరైనా కాంగ్రెస్ గెలుపు ముఖ్యమని తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పచ్చిమట్ల శివరాజ్ గౌడ్ పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని వైఎస్ సిపి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుని మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదానం ప్రారంభించారు. ముందుగా కొండ లక్ష్మణ్ బాబూజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భువనగిరి నియోజకవర్గంలో 60 శాతం ఉన్న బీసీలకు టికెట్ ఇవ్వాలని కోరారు. అధిష్టానం ఎవ్వరికీ టికెట్ ఇచ్చిన అందరం కలిసికట్టుగా పనిచేసి విజయం సాధిస్తామని తెలిపారు. అభ్యర్థి ఎవరైనా కాంగ్రెస్ గెలుపు ముఖ్యమని సూచించారు. మండల, గ్రామ, బూత్ స్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలను గడప గడపకు తిరిగి ప్రజలకు వివరించాలన్నారు. కార్యకర్తలు అందరూ ఐక్యంగా పనిచేసి కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏం తుర్కపల్లి మాజీ ఎంపీటీసీ పల్సం సతీష్ గౌడ్, భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు వల్లందాస్ ఆదినారాయణ,



శనిగారపు పాండు, యూత్ నాయకులు బత్తిని నాగేష్ గౌడ్, బత్తిని సైదులు గౌడ్, మునుకుంట్ల అశోక్ గౌడ్, గోగి కార్ వేణు, గుండాల సత్యనారాయణ, బైరు సైదులు, జంగం శంకరయ్య, వైఎస్ సిపి యూత్ సభ్యులు పల్సం రాజు, పబ్బు స్వామి సభ్యులు పాల్గొన్నారు.

# శివాలయం మరియు కృష్ణా నది పరిసర ప్రాంతంలో శ్రమదానం

**దామరచర్ల సెప్టెంబర్ 27(మనం న్యూస్ ):** ఈ రోజు అనగా తేది.27-09-2023 (బుదవారం) న స్వచ్చతహి సేవ కార్యక్రమము భాగంగా శ్రమదానం కార్యక్రమము గ్రామ పంచాయతీ వాడపల్లి యందు శివాలయం గుడి, కృష్ణనది పరిసర ప్రాంతంలో శ్రమదానం కార్యక్రమము నిర్వహించనైనది. ఇట్టి కార్యక్రమములో గౌరవ %వీూా% శ్రీమతి నందిని రవితేజ గారు మరియు గౌరవ %గ్గుజ% శ్రీమతి లలిత హతిరం గారు, గౌరవ సర్పంచు శ్రీమతి కొందుటి మాధవి సిద్దయ్య గారు గౌరవ %వీుజ% శ్రీమతి కే.అనంత లక్ష్మి శ్రీనివాస రెడ్డి గారు, %వీుణా% శ్రీ %ూూ% జానయ్య గారు, %ూూాణ% నాగయ్య గారు,



%వాదీవీ% జిల్లా కో ఆర్డినేటర్ శ్రీ శంకర్ బాబు మరియు యం. డి.మోహిద్ గారు, %వీుూ% శ్రీ మోహ్సిన్ బిన్ అహ్మద్ గారు, %ూూా% నాగేశ్వర రావు గారు, %ూూవీ% దిలీప్ కుమార్ గారు సమభావన సంఘం, మహిళలు మరియు గ్రామ ప్రజా ప్రతినిదులు పాల్గొన్నారు.

# గుమిడేల్లి శతకావిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యాలి

## - ప్రజాభారతి అధ్యక్షుడు కవి దేవినేని అరవిందరాయుడు

**మనం మోత్కూర్ :** మోత్కూరు ప్రజాభారతి సాహితీ సాంస్కృతిక సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రజాభారతి ప్రధాన కార్యదర్శి కవి గుమ్మిడేల్లి వెంకన్న రాసిన గుమ్మడేల్లి శతకావిష్కరణ కార్యక్రమం జరుగుతుందని ప్రజాభారతి అధ్యక్షుడు కవి దేవినేని అరవిందరాయుడు తెలిపారు. బుధవారం స్థానిక ఉన్నత పాఠశాలలో ప్రచార పత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా అరవిందరాయుడు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి తెలంగాణ సాహిత్య అకాడమీ తొలి చైర్మన్ డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరవుతారని తెలిపారు. ప్రముఖ అవధాని అవుసుల భాను ప్రకాష్, జిల్లా రచయితల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ పోరెడ్డి రంగయ్య, బండారు జయశ్రీ, ప్రముఖ కవి వాకిటి రాంరెడ్డి, తదితరులు హాజరవుతారని తెలిపారు స్థానిక వైజే ఫంక్షన్ హాల్ లో జరిగే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా భారతి ప్రతినిధులు, కవులు మర్రి జయశ్రీ ,గాదే వెంకటేశ్వర్లు, ప్రజాభారతి పూర్వ అధ్యక్ష కార్యదర్శులు టి ఉప్పలయ్య ,కే మహేందర్, టీ



మనోహరా చారి, బయని రాజు, బి. హనుమంతు, యస్ మనోహర్ ,కే యాకయ్య, ఏ ఆవిలిమల్లు, బయన్ వెంకటేశ్వర్లు, అశోక్ తదితరులు పాల్గొన్నారు

# రేషన్ దుకాణాలలో ఈ-కేవైసీ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలి

**చిట్యాల, సెప్టెంబర్ 27(మనం న్యూస్ ):** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం ఈనెల 30 లోపు అన్ని రేషన్ షాపులలో ఈ కేవైసీ ప్రక్రియను పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రేషన్ డీలర్లను ఆదేశించారు. బుధవారం చిట్యాల పట్టణ కేంద్రంలోని ఒకటవ నెంబర్ రేషన్ దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పౌరసరఫరాల వ్యవస్థను పటిష్టం చేసేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం ఈ కేవైసీ ప్రక్రియను పటిష్టంగా చేపట్టిందని, ప్రతి రేషన్ దుకాణదారుడు ఈనెల 30 వరకు రేషన్ దుకాణాలను తెరిచి ఉంచి వీలైనంత త్వరగా ఈకేవైసీ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. ఒకవేళ ఎలాంటి కారణం చేతనైన రేషన్ దుకాణాలను తెరవని డీలర్లపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని



హెచ్చరించారు. ఆయనతోపాటు డిసిఎస్ఓ వెంకటేశ్వర్లు, డిఎం నాగేశ్వరరావు, ఆర్ఐ లింగస్వామి లు ఉన్నారు...

# ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు



**ఆత్మకూరు(ఎం), సెప్టెంబర్ 27 (మనం న్యూస్):** స్వాతంత్ర్య సమర యోధులు తెలంగాణ రాష్ట్ర పోరాట యోధులు కొండా లక్ష్మణ్ బాపూజీ 108వ జయంతి వేడుకల సందర్భంగా ఆత్మకూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో వారి చిత్ర పటానికి స్థానిక సర్పంచ్ జన్నాయికోడే నగేష్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం, తెలంగాణ రాష్ట్ర సాధనకు వారి పోరాట పటిమ మాజీ మంత్రిగా శాసన సభ్యులు గా వారు చేసిన కృషి భావి తరాలకు స్ఫూర్తిదాయకం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ యాస లక్ష్మారెడ్డి, పంచాయతీ కార్యదర్శి ఆనంద్ కుమార్, వార్డు మెంబర్ బొబ్బల అంజి రెడ్డి, బీజేపీ పట్టణ అధ్యక్షులు లోడి వెంకటయ్య, పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు ఎలగందుల మహేష్, పట్టణ అధ్యక్షులు నోముల యాదగిరి, ప్రధాన కార్యదర్శి పెంట శంకరయ్య, జిల్లా కార్యదర్శి సుల్తాన్ పురుషోత్తం, సంఘం నాయకులు ఎలగందుల శ్రీను, వంగ శ్రీను, రచ్చ భిక్షపతి, గుర్రం నర్సింహా, నల్ల దయానందం, ఎలగందుల దత్తాద్రి, నల్ల నర్సయ్య, అంబటి రాజు, సుల్తాన్ కృష్ణమూర్తి, బొజ్జ వెంకటేష్, నల్ల భిక్షపతి, సాయిని శ్రీకాంత్, మూషం చందు, బోడ యాదగిరి, వంగరి ఋషి తదితరులు పాల్గొన్నారు.

# ఆటోలో పరిమితికి మించి జనాలని ఎక్కిస్తే కఠిన చర్యలు తప్పవు



**త్రిపురారం, సెప్టెంబర్ 27 మనం న్యూస్:** త్రిపురారం మండలం ఆటోలో పరిమితికి మించి జనాలని ఎక్కిస్తే కఠిన చర్యలు తప్పవు త్రిపురారం ఎస్ఐ కే వీరశేఖర్ త్రిపురారం మండలం వ్యాప్తంగా ఆటోలు నడుపుతున్న ఆటో యజమానులకు మరియు డ్రైవర్లకు తెలియజేయునది ఏమనగా మీ యొక్క ఆటోలలో పరిమితికి మించి జనాలను ఎక్కించినట్లయితే చర్యలు తప్పవు అలాగే ఆటోకు సంబంధించినటువంటి అన్ని రకాల కాగితాలు డ్రైవర్ లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలి ఇవన్నీ ఏవి లేకపోయినా కఠిన చర్యలు తీసుకోబడును మంగళవారం రోజు ఎక్కువ మంది ప్రజలతో నడుస్తున్న రెండు ఆటోలపై కేసులు కూడా చేయడం జరిగింది కావున ఆటో యజమానులు డ్రైవర్లు జాగ్రత్తగా అన్ని కాగితాలు ఉంచుకొనిఆటోలు నడపగలరు.

# ఘనంగా విఘ్నేశ్వరునికి పూజలు



**ఆత్మకూర్(ఎం), సెప్టెంబర్ 27 (మనం న్యూస్):** ఆత్మకూరు ఎం మండల కేంద్రంలోని మెయిన్ రోడ్ వద్ద గల విఘ్నేశ్వరుని వద్ద బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కోరే వెంకన్న - పద్మ నీడ్స్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు కాను గంటి శ్రీశైలం - అలివేల దంపతులు విఘ్నేశ్వరునికి ఘనంగా పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి : మద్దెల. కృష్ణ..

**చింతపల్లి సెప్టెంబర్ 27(మనం న్యూస్):** ..ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని గోడకొండ్ల కాంగ్రెస్ సీనియర్ నాయకులు మద్దెల. కృష్ణ అన్నారు. ఈరోజు బుధవారం వేణుగోపాల స్వామి దేవాలయం ముందు ఏర్పాటుచేసిన గణేష్ మండపం వద్ద మద్దెల. లలిత కృష్ణ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తన సొంత ఖర్చులతో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. గత నాలుగు సంవత్సరాల నుంచి ప్రతి సంవత్సరం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొండూరు .శ్రీదేవి శ్రీనివాస్, ఎంపీపీ కొండూరు .భవాని పవన్ కుమార్,, పద్మావతి హాస్పిటల్ చైర్మన్ యసాని. రాజ వర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ అంగిరేకుల .గోవర్ధన్,ఊరే. లక్ష్మణ్, అంగిరేకుల. గోపాల్ ,జిల్లా నాయకులు మాస. భాస్కర్ ,శ్యామల.



వెంకటేశ్వర రెడ్డి,శ్యామల. కేశవరెడ్డి,లగ్గోని.అశ్విని యాదయ్య గౌడ్, వేణుగోపాల స్వామి గుడి చైర్మన్ కే. యాదయ్య, బి. నిరంజన్ గౌడ్, మండప నిర్వాహకులు వీరమల్ల. శంకర్, అబ్బయ్య,రవి,శివ,సందీప్,బాను,పి..శివ,కిరణ్, వివిధ పార్టీల నాయకులు ,గోడకండ్ల గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

## ఘనంగా ప్రదోష కాల పూజ



**అడవిదేవులపల్లి, సెప్టెంబర్ 27, (మనం న్యూస్ ) :** అడవిదేవులపల్లి గ్రామంలో వేయించేసియున్న శ్రీ సోమేశ్వర స్వామి ఆలయంలో బుధవారం స్వామివారికి ప్రదోషకాల పూజ ఘనంగా నిర్వహించడం జరిగింది .ఆలయ అర్చకులు రామ్మోహన్ ఆధ్వర్యంలో శ్రీ మహాగణపతి స్వామి వారికి, నందీశ్వర స్వామి వారికి, శ్రీ సోమేశ్వర స్వామి వారికి పంచామృత స్నానాలు, రుద్రాభిషేకాలు నిర్వహించినారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు రామ్మోహన్, భక్తులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీ సాయి సదనలో ఘనంగా వినాయక శోభయాత్ర కార్యక్రమం



**నల్గొండ సెప్టెంబర్ 27( మనం న్యూస్ )** గణేష్ నవరాత్రులను పురస్కరించుకొని బుధవారం నల్గొండ పట్టణంలోని చర్లపల్లి శ్రీ సాయి సదన్ కాలనీలో ఏర్పాటుచేసిన, గణేష్ నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు, ప్రత్యేక పూజలఅనంతరం పెద్ద ఎత్తున కోలాహలంగా శోభాయాత్రను నిర్వహించారు .ఈ కార్యక్రమం లో శ్రీనివాస్ రెడ్డి, కర్ణాకర్ రెడ్డి, విజయ్ కుమార్, మంగారెడ్డి, వెంకటరెడ్డి, ప్రవీణ, మహిళలు,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు

## బ్యాంకు సేవలను బీమా పథకాలను రైతులు మహిళా సంఘాలు సద్వినియోగం చేసుకోవాలి

**మోత్కూర్ :** ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస బ్యాంకు అందిస్తున్న బ్యాంకింగ్ సేవల తోపాటు ఖాతాదారులు బీమా సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని బ్రాంచి మేనేజర్ డి రాజేంద్రప్రసాద్ కోరారు బుధవారం స్థానిక ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ వికాస బ్యాంకు ముందు వి ఎస్ ఆర్ కళాబృందం ఆధ్వర్యంలో నిర్వహించిన కళా ప్రదర్శన ప్రారంభించిన సందర్భంగా ఖాతాదారులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ తమ బ్యాంకు ద్వారా రైతులకు మహిళా సంఘాలకు రుణాలతో పాటు గృహ రుణాలు వ్యక్తిగత రుణాలు వాహన లపై రుణాలు కూడా అందజేయడం జరుగుతుందని దానితోపాటు ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా అటల్ పెన్షన్ తదితర బీమా



సదుపాయాలతో పాటు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కళాకారుల బృందం సభ్యులు వి శివకుమార్ రాజులు ప్రదర్శన ఇచ్చారు కార్యక్రమంలో అకౌంటెంట్ సత్య వర్షిని ఫీల్డ్ ఆఫీసర్ నాగరాజు క్యాషియర్లు గాయత్రి అపర్ణ బ్యాంకు మిత్ర రాజు ఖాతాదారులు పాల్గొన్నారు

## చిట్యాల మండలంలో పలు రైస్ మిల్లులను సందర్శించిన అదనపు కలెక్టర్ శ్రీనివాస్

**చిట్యాల, సెప్టెంబర్ 27(మనం న్యూస్ ):** చిట్యాల మండలంలోని వెంకటేశ్వర రైస్ ఇండస్ట్రీస్, పరమేశ్వరి రైస్ మిల్, వరలక్ష్మి రైస్ మిల్లను బుధవారం అదనపు కలెక్టర్ శ్రీనివాస్, డిసిఎస్ఓ వెంకటేశ్వర్లు, డిఎం నాగేశ్వరరావు, సందర్శించడం జరిగింది. తెలంగాణ ప్రభుత్వం ఆదేశానుసారం జిల్లాలోని అందరు



రైస్ మిల్లర్స్ ఖరీఫ్ 2022-23 మరియు రబీ 2022- 23 సంవత్సరం గాను సిఎంఆర్ ( కష్టం మిల్లింగ్ రైస్ ) త్వరగా డెలివరీ చేయవలసిందిగా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ ఆదేశించారు. ఈ జిల్లాలో ఖరీఫ్ 2022-23 సంవత్సరం గాను 2.98 లక్షల ఎంటీఎస్ వరి ధాన్యం జిల్లాలో మిల్స్ వారికి ఇవ్వగా దీని నిమిత్తం జిల్లాలోని అందరూ రైస్ మిల్స్ వారు 2.20 లక్షల ఎంటిఎస్ బియ్యం డెలివరీ చేసినారు. బ్యాలెన్స్ సిఎంఆర్ డెలివరీ 0.78 లక్షల బియ్యమును త్వరగా డెలివరీ చేయవలసిందిగా 2022 - 2023 సంవత్సరం గాను 4.70 లక్షల ఎంటీఎస్ వరి ధాన్యం జిల్లాలో మిల్లి వారిగా ఇవ్వగా దీన్ని నిమిత్తం జిల్లాలోనే అందరూ రైస్ మిల్స్ వారు 0.79 లక్షల ఎంటిఎస్ బియ్యం డెలివరీ చేసినారు. బ్యాలెన్స్ సిఎంఆర్ డెలివరీ 3.91 లక్షల బియ్యంను త్వరగా డెలివరీ చేయవలసిందిగా ఆదేశించారు.

## ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి పలు కంపెనీల ప్రతినిధులతో జూన్ మీటింగ్

**నల్గొండ- సెప్టెంబర్ 27 (మనం న్యూస్) :** నల్గొండ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి అక్టోబర్ 2వ తేదీ పురపాలక %డ% ఐటి శాఖ మాత్యులు కేటీఆర్ నల్లగొండలో ప్రారంభించనున్న ప్రతిష్టాత్మక ఐటీ హబ్ కు ఆహ్వానిస్తూ పలు ఐటి కంపెనీలతో.. జూమ్ మీటింగ్ లో ఆహ్వానించారు. అదేవిధంగా గత నెలలో నిర్వహించిన జాబ్ మేళా సందర్భంగ హాజరైన వివిధ కంపెనీల యాజమాన్యాలతో మాట్లాడుతూ.. స్థానిక యువతను ఎక్కువ మందిని రిక్రూట్ చేసుకునే విధంగా వారిని అభ్యర్థించారు. సకల సౌకర్యాలతో నల్లగొండ ఐటి టవర్ అక్టోబర్ రెండు నా



ప్రారంభించకపోతున్నందున వెంటనే తమ కంపెనీలను నల్గొండలో ఏర్పాటు చేసుకొనుటకు తరలి రావలసిందిగా వారికి విజ్ఞప్తి చేశారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళులు



**చండూర్ - సెప్టెంబర్ 27 ( మనం న్యూస్ ) :** చండూరు పురపాలక కార్యాలయంలో తొలి తెలంగాణ పోరాట యోధులు కొండా లక్ష్మణ్ బాపూజీ 108వ జయంతిని బుధవారం రోజు పురపాలక అధికారులు వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొండ లక్ష్మణ్ బాపూజీ ఉద్యమ స్ఫూర్తిని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పురపాలక మేనేజర్ ప్రభాకర్, జూనియర్ అసిస్టెంట్ అరుణకుమారి,వార్డుల అధికారులు పాల్గొన్నారు.

## చండూరు మండలం లో ఘనంగా వినాయక నిమజ్జనం



**చండూరు- సెప్టెంబర్ 27( మనం న్యూస్ ) :** చండూరు మండలంలో బుధవారం రోజు మండలంలోని అన్ని గ్రామాల్లో ఘనంగా వినాయక నిమజ్జనం శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు తావు లేకుండా ప్రశాంతంగా నిర్వహించారు.

## ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితం స్ఫూర్తిదాయకం




**మోత్కూర్ :** స్వాతంత్ర్య సమర యోధుడు,తెలంగాణా పోరాట యోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకుని బుధవారం మోత్కూరు శాఖ గ్రంథాలయం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ కోమటి మత్స్యగిరి ,డైరెక్టర్ దొంతోజు శ్రీను, గ్రంథాలయ ఇంచార్జ్ చిలకమర్రి బాబు చారి,బిసీ రిజర్వేషన్ సాధన సమితి అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్,బీ ఆర్.ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు కందుల విక్రాంత్, ప్రాథమిక పాఠశాల ఎస్సెమ్సీ చైర్మన్ ధండ్ల కళ్యాణ్, కొండా లక్ష్మణ్ బాపూజీ అభిమానులు ఎం.డి నిజాం, బయ్యని రాజు, సజ్జనం మనోహర్,చేపూరి బిక్షం, కోమటి జనార్ధన్, కొమురయ్య,కోమటి అనిల్,ఫరీద్,దోంతోజు నవీన్ చారి పాల్గొన్నారు.

# డబల్ బెడ్రూం ఇండ్ల పట్టాలు పంపిణి చేసిన కూసుకుంట్ల

**సంస్థాన్ నారాయణపురం,సెప్టెంబర్ 27, మనం న్యూస్ :** మండలంలోని సర్వేల్ గ్రామంలో నిర్మించిన డబల్ బెడ్రూం ఇండ్ల పట్టాలను బుధవారం ఇండ్లు లేని నిరుపేదలకు సోంత ఇండ్లను మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను పారదర్శకంగా అమలు చేస్తున్నామన్నారు.ఇండ్లు లేని నిరుపేదలకు సోంత ఇండ్లు అందజేసి అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి కేసిఆర్, మంత్రి కేటీఆర్, హరిష్ రావు, జగదీశ్‌రెడ్డి లకు కృతజ్ఞాతలు తెలిపారు. మరి కొంత మంది పేదలకు ఇంటి స్థలాల పట్టాలు అందజేశారు. పంచాయతీ కార్యదర్శిలకు ప్రభుత్వం చేసిన రెగ్యూలరైజేషన్ సర్టిఫికెట్లను అందజేశారు. మాజి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి రాజీనామా వల్ల మునుగోడు నియోజక వర్గంకు పట్టిన శని వదిలిందన్నారు. ఉప ఎన్నికల్లో తనను గెలిపించడం మూలంగా రూ.571కోట్లు మంజురు చేయించారన్నారు. ఈ నిధులతో చౌటుప్పల్, నల్లగోండ, మునుగోడు , ఇడికుడ, చండూరు, కనగల్లు, మర్రిగూడెం, కోత్వాయి డబల్ రోడ్లుతో పాటు నారాయణపురంలో గిరిజన ఆశ్రమ పాఠశాల, సంత్ సేవాలాల్ భవనం ఏర్పాటు, చౌటుప్పల్‌లో 100పడకల ఆసుపత్రి, చండూరు రెవిన్యూ డివిజన్ ఏర్పాటు, నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో రూ.2కోట్ల నుండి 50లక్షలకు తగ్గకుండా సిసి రోడ్ల నిర్మిణాలు చేపట్టినట్లు తెలిపారు. కేసిఆర్ మరోసారి తనకు అవకాశం ఇచ్చిండన్నారు. ఆశీర్వదించి గెలిపిస్తే మునుగోడును అభివృద్ధి పథంలో తీసుకుపోతానన్నారు. శివన్నగూడెం, లక్ష్మణాపురం ప్రాజేక్టులను పూర్తిచేసి ఆ నీళ్ళతో ఈ ప్రాంత ప్రజల కాళ్లు కడిగి రుణం తీర్చుకుంటానన్నారు. వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే కేసిఆర్ మరోసారి ముఖ్యమంత్రి అవుతారన్నారు. ఈ కార్యక్రమంలో జేడ్పిటీసి వీరమల్ల బానుమతి వెంకటేశ్, సర్పంచ్ కట్టెల బిక్షపతి, ఎంపీటీసీ సభ్యులు ఈసం యాదయ్య, నర్రి పావని, పిఎసిఎస్ చైర్మెన్ దోడ యాదిరెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు సుర్వి యాదయ్య, మైల యాదవరెడ్డి, పాండు రంగానాయక్, ఒగ్గు గణేష్, చౌటుప్పల్ ఆర్డీవో జగన్నాద రావు, డిపిఒ సునంద, డివిల్పిఓ సాధన, తహసిల్దార్ ఎం కృష్ణ, ఎంపిడివొ ఆవుల రాములు, ఉప సర్పంచ్ బాలగొని బక్కులు, తదితరులు పాల్గోన్నారు.



# 490 మంది రైతులకు రుణాలు మాఫి

**సంస్థాన్ నారాయణపురం,సెప్టెంబర్ 27, మనం న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వము రైతులకు రుణమాఫి కింద 490 మంది రైతులకు రూ.2కోట్ల 33వేలు మాఫి జరిగిదని పిఎసిఎస్ చైర్మెన్ జక్కిడి జంగారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని పిఎసిఎస్ ఆద్వర్యంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో అయన మాట్లాడారు. ఈ సందర్భంగా జంగారెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ సహకార సంఘం ఎప్పటికప్పుడు రైతులకు ఇబ్బందులు తలేత్తకుండా ఏరువులను అందుబాటులో వుంచిందన్నారు. రుణామాఫి జరిగిన కొంత మంది రైతులకు రుణాలు మంజురు చేసినట్లు తెలిపారు. 2022-23 జమ, ఖర్చుల వివరాలు రైతులకు వివరించి, 2023-24 సంవత్సర అంచన బడ్జేట్ ను సభలో ప్రవేశపెట్టి అమోదించారన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు బొడ్డుపల్లి గాలయ్య, ముత్యాలు, అంజయ్య, చెరుకుపల్లి నర్సింహ్మా, గడ్డం పాపమ్మ, రైతులు,సిబ్బంది శేఖర్, శంకర్, వెంకటేశ్, యాదయ్య, రవి, పాల్గోన్నారు.



# సమస్యల వలయంలో ఉత్తమ గ్రామపంచాయతీ

**-ఎంపీడీఓ కార్యాలయం లో గ్రామ సమస్య ల పై వినతి పత్రం అందజేత**

**(మొదటిపేజీ తరువాయి)**

బహిరంగ సైదులు ఇంటి వద్ద నుండి శీనన్న బజార్ వరకు సిసి రోడ్డు మురికి కాలువ లు లేకా మరియు గ్రామంలో కొన్నిచోట్ల సిసి రోడ్లు మురుగు కాలువలు లేక కొన్నిచోట్ల వీధి దీపాలు కూడా వేయడ%శీ% పట్టించుకోవడం లేదని తెలిపారు., అడవిదేవులపల్లి గ్రామంలోని చిన్నపాటి వర్షం పడిన వర్షపు నీరు ఇండ్లలోకి చేరి గ్రామ ప్రజలకు విష జ్వరాలు డెంగు మలేరియా జ్వరాలు వ్యాపించి ఆసుపత్రుల పాలవుతున్నారని తెలిపారు.మా యొక్క గ్రామ సర్పంచి ని మరియు గ్రామ కార్యదర్శి వాసుదేవ రెడ్డి ని గ్రామంలో పారిశుద్ధ్యము మురుగు కాలువలు సిసి రోడ్లు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నార అని అడుగగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము నుఉడి నిధులు రావడం లేదని జవాబు ఇచ్చినారని తెలిపారు.కానీ నా యొక్క దళిత కాలనీలో గ్రామ సభ పెట్టి మీకు సిసి రోడ్లు మురుగు కాలువలు కట్టిస్తామని కొలతలు వేసుకోవడం పలుమార్లు జరిగిందని పేర్కొన్నారు.ఇప్పటివరకు సిసి రోడ్లు మురుగు కాలువలు నిర్మాణం జరగడం లేదు గొప్పలు చెప్పుకునే ఈ యొక్క తెలంగాణ టిఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వము దళితులకు ఎంతో మా బీఆర్ఎస్ ప్రభుత్వము ఎన్నో పథకాలు ఇచ్చాము దళిత కాలనీలను ఎంతో అభివృద్ధి చేస్తామని చెప్పినా నాయకులు మాకు ఎందుకు సిసి రోడ్లు పోయించడం లేదు మురుగు కాలువలు కొత్తగా నిర్మాణం ఎందుకు చేయడం లేదని మా యొక్క దళిత ఓట్లు కావాలి కానీ మీకు మా యొక్క సమస్యలను మీరు పట్టించుకోవడంలేదని ప్రశ్నిస్తున్నానని తెలిపారు.మా యొక్క నిధులు చట్టప్రకారం రావాల్సిన నిధులు ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు ఏమయ్యాయని అన్నారు.ఎమ్మెల్యే మీ యొక్క అడవిదేవులపల్లి గ్రామానికి కోట్ల రూపాయల నిధులు కేటాయించాము అని అనడం జరిగిందని గ్రామంలో ఎక్కడ చూసినా తీవ్రమైన సమస్యలు ప్రజలు ఎదుర్కొంటున్నారని అన్నారు.ఈ కోట్ల రూపాయలు ఎక్కడికి వెళ్లినాయని ప్రశ్ని%శీ%చి నారు . ప్రజల ఓట్లు కావాలి కానీ ప్రజా సమస్యలను ఎందుకు పట్టించుకోవడం లేదని అన్నారు. బాలేం పల్లి గ్రామ దళిత కాలనీలో మురుగు కాలువలు కూడా లేవు కనీసము చెత్త బండి కూడా దళిత కాలనీకిరావడం లేదు మేము దళితులమని మేము అంటరాని వాళ్ళమని మమ్ములను పట్టించుకోవడం లేదు నా యొక్క రెండవ వార్డులో సమస్యలు ఉన్నాయి అని అంటే గ్రామ సభలో చూద్దాము అని చెప్పి పేరుకే గ్రామ పంచాయతీ తీర్మానం చేసినట్లుగా వ్రాసుకుని నన్ను మోసం చేసినారు ఇప్పటికైనా అధికారులు గ్రామ సర్పంచ్ గారు నా యొక్క రెండో వార్డులో గ్రామంలో కొన్నిచోట్ల సిసి రోడ్లు మురుగు కాలువ లేవు ఇప్పటికైనా అధికారులు స్పందించి మా యొక్క దళిత కాలనీలో గ్రామంలో ఎక్కడెక్కడ అయితే సిసి రోడ్లు లేవు మురుగు కాలువలు లేవో నిర్మాణం చేపట్టాలని ఉత్తమ గ్రామ పంచాయతీ లో సమస్య లపై వినతి పత్రం లో తెలిపామని అన్నారు

# ఈపంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి

**జాజిరెడ్డిగూడెం, సెప్టెంబర్27(మనం న్యూస్)ః** పంచాయతీరాజ్ శాఖలోని టెక్నికల్ వ్యవస్థలో 13 సంవత్సరాలుగా పని చేస్తున్న 32మంది జిల్లా ప్రాజెక్ట్ మేనేజరులకు గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న 1619 మంది ఈపంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లకు పేస్కేల్, జూనియర్ అసిస్టెంట్ పే స్కేల్ అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని ఈపంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ల సంఘం తుంగతుర్తి నియోజకవర్గ ఇంఛార్జి చింతల సురేష్, నాగారం ఆపరేటర్ గుంటకండ్ల రాధిక అన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈపంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లకు జూనియర్ అసిస్టెంట్ పేస్కేల్ అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. మహిళ ఉద్యోగులందరికి వేతనలతో కూడిన ప్రసూఇ సెలవులు కల్పించి ఉద్యోగులందరికి ఆరోగ్య బీమా, ఆరోగ్యభద్రత కల్పించాలన్నారు. ఆనంతరం నాగారం ఎంపీపీ కూరం మణివెంకన్నకు సమ్మె నోటీసును అందజేశారు. తమ సమస్యలను తుంగతుర్తి ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిశోర్‌కుమార్ దృష్టికి తీసుకెళ్లి తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

# మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఎం సి ఎం ఫౌండేషన్ చైర్మన్ నల్లగొండ ఆంజనేయులు



**హాలియా సెప్టెంబర్ 27 ( మనం న్యూస్ ):**

హాలియా మున్సిపాలిటీ 5వ వార్డు లో కె సి యూత్ ఆధ్వర్యంలో కీ"శే" నల్లగొండ చంద్రయ్య మంగమ్మ జ్ఞాపకార్థం కుమారుడు, కోడలు నల్లగొండ ఆంజనేయులు డి ఈ ఈ విజయలక్ష్మి ఏ %శీ% దంపతులు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.కార్యక్రమంలో హాలియా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ నల్గొండ సుధాకర్ , శ్రీను, వెంకటయ్య, బాలు, సురేష్, కిరణ్, హరిబాబు, సంతోష్, శివ, అనిల్, సాయి, రాము, కోటి, వినోద్, రాజేష్, ధనుష్, సునీల్, మనోజ్, బబ్లు, శ్రీకాంత్, మరియు వార్డు పెద్దలు, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# శ్రీ కృష్ణా యుత్ ఆధ్వర్యంలో ఘనంగా 10వ రోజు శ్రీ గణపతి పూజా కార్యక్రమాలు

**వేములపల్లి సెప్టెంబర్ 27 ( మనం న్యూస్):** మండల కేంద్రంలోని శ్రీ కృష్ణా యూత్ ఆధ్వర్యంలో బుధవారంగణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా10 వ రోజు ఘనంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు.పూజా కార్యక్రమంలో నాగవెల్లి శంకర్ దంపతులు, నాగవెల్లి శ్రీనివాస్ దంపతుల,జడ సైదులు యాదవ్ దంపతులు పూజా కార్యక్రమాలను నిర్వహించారు. గురువారం(ఈ రోజు) మధ్యాహ్నం మూడు గంటలకు లడ్డువేలం పాట అనంతరం శ్రీ గణపతి శోబయాత్ర ప్రారంభం అవుతుందని కమిటీ సభ్యులు తెలిపారు. గత 18 సంవత్సరాల నుండి గణపతి లడ్డు దక్కించుకున్న వారికి కళ్యాణం,



సంతాన యోగం కలిగాయని ఆర్థిక ఆర్థిక వ్యాపార రంగాలలో కలిసి వచ్చిందని లడ్డు దక్కించుకున్న వారు చెపుతున్నారు. తమకు స్వామి వారు కృప ఎల్లవేళలా కలిగి ఉండాలని యూత్ సభ్యులు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించే భాగ్యం వినాయక స్వామి కల్పించాలని కోరుతున్నారు

# 36 లక్షల రూపాయలతో గణపతి లడ్డు దక్కించుకున్న పెరిక కరణ్

**నల్గొండ, సెప్టెంబర్ 27 (మనం న్యూస్ ) :** నల్లగొండ పాత బస్తీ హనుమాన్ నగర్ ఒకటో నెంబర్ వినాయకుడి దగ్గర లడ్డువేలం.హెూరా హెూరీగా కొనసాగిన లడ్డూ వేలం పాట.36 లక్షలు లక్షలకు వేలంపాటలో లడ్డు దక్కించుకున్న మాదిగ యువజన సంఘాల జేఏసీ నేత కరణ్ జయరాజ్.

# ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

**నల్గొండ :** తెలంగాణ ఉద్యమ నేత పద్మశాలి జాతి పిత బడుగు వర్గాల ఆశా జ్యోతి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని పోపా నల్లగొండ జిల్లా అధ్యక్షులు రావిరాల నర్సయ్య అన్నారు బుధవారం స్థానిక ఎస్ పి టి మార్కెట్ లోని పోపా కార్యాలయం లో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 108వ జయంతి సందర్బంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులార్పించారు ఈ కార్యక్రమంలో పోపా సభ్యులు పాపని వెంకటేశ్వర్లు ఆనందపు ఆదినారాయణ పున్న అంజయ్య లాల్ బహదూర్ శాస్త్రి ఎర్రమాద కరుణాకర్ సత్యరమణ కర్నాటి శ్రీనివాసులు పున్నచండి కేశ్వర్ గంజి రాజేందర్ రాపోలు వెంకటేశ్వర్లు పున్నసోమనాథ్,మునస వెంకటేశ్వర్లు, జెల్ల పుల్లయ్య,మద్దూరి శ్రీహరి తదితరులు పాల్గొన్నారు

# ఫలించిన నకిరేకల్ ఎమ్మెల్యే లచిరుమర్తి లింగయ్య కృషి..

**చిట్యాల, సెప్టెంబర్27(మనం న్యూస్ ):** ఎన్నోయే ండ్లుగా ఎదురు చూస్తున్న అమ్మనబోలు మండల కల సాకారం,నార్కట్ పల్లి మండలంలోని అమ్మనబోలు మండల కేంద్రంగా ఏర్పాటు. ఎమ్మెల్యే చిరుమర్తి అభ్యర్థన మేరకు అమ్మనబోలును నూతన మండలంగా ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం. ఆనందం వ్యక్తం చేసిన నగరికల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య.



# అన్నదానం మహాదానం



**పెన్‌పహాడ్, సెప్టెంబర్27(మనం న్యూస్)ః** మండల పరిధిలోని అన్నారం బ్రిడ్జి గ్రామంలోని ఎస్సీకాలని వద్ద ఏర్పాటు చేసిన గణపతి విగ్రహం వద్ద బుధవారం అన్నదానం నిర్వహించారు. ఈసందర్భంగా అన్నదాతలుగా మీసాల కలమ్మ లింగయ్యలు ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ మీసాల రమణ దేవయ్యలు పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈకార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ యగడి మురళి, వీరస్వామి, అంతయ్య, నకిరేకంటి వెంకన్న, నకిరేకంటి ప్రభాకర్, సైదులు, గౌతమి, గోపి, విజయ్, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.